

కార్మికుల శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారులు

మేడే వారోత్సవాల ముగింపు సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-జహీరాబాద్

దేశంలో, రాష్ట్రంలో కార్మికుల శ్రమను పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు దోచుకుంటున్నారని.. వారికి వత్తాసుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఆరోపించారు. మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో శుక్రవారం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా ఫ్రూట్ మార్కెట్ నుంచి సీఐటీయూ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించి.. అనంతరం ముగింపు సభ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికుల జీవితాలు క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నాయన్నారు. పూర్వం ఉన్న 12, 16 గంటల పని విధానాలను తిరగి తీసుకురావడానికి ప్రభు త్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. కేవలం కొంతమంది పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరిస్తూ, కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేసి 4కోడ్‌లను తేవడం జరిగిందన్నారు. కార్మికుల చట్టాలు, హక్కుల సాధన, 8గంటల పనిని కాపాడుకోవడానికి, కనీస వేతనాలు అమలు కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, వివిధ పరిశ్రమల, రంగాల సీఐటీయూ నాయకులు కనకారెడ్డి, వంశీ కృష్ణ, ప్రభు, నారాయణ, వీరయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 6 మే 2023

జిల్లాకు హరిత నిధి

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు







నవ తెలంగాణ కొండపాక

సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేసి హరితనిధి ఏర్పాటుకు వేదికగా సిద్ధిపేట జిల్లా ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శుక్రవారం కొండపాక మండలం మర్పడగ గ్రామం శివారు తేజోవనం అర్బన్ ఫారెస్ట్ పార్కులో సెంట్రల్-మెగా నర్సరీ, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ హరిత నిధి నర్సరీ, అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ క్వార్టర్స్-3లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవెన్యూ ప్లాంటేషన్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 50 లక్షల మొక్కల సామర్థ్యంతో సెంట్రల్ నర్సరీ ఏర్పాటు, మూడేళ్ల పేరిట రూ.5 కోట్ల 85 లక్షల నిధి కేటాయింపు చేసుకున్నట్లు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకూ, పట్టణ ప్రాంతాలకు అవసరమైన పండ్లు, పూల, బ్యూటిఫికేషన్ మొక్కలు పెంచి ఈ ప్రాంతం నుంచి వేరే దగ్గరకు పోకుండా ఇక్కడే లభించేలా ఈ మెగా నర్సరీ నిర్వహణ ఉండాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. తేజోవనం అర్బన్ పార్కులో నర్సరీలో పడిపోయిన ఆకులతో వర్మీ కంపోస్టు తయారు చేయాలని సూచించారు. సిద్ధిపేట జిల్లా హరిత నిధి 50 లక్షల మొక్కల సామర్థ్యం కలిగి 5 కోట్ల 85 లక్షలతో మూడేళ్లకు సరిపోయే సెంట్రల్ నర్సరీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. చింతమడక అర్బన్ పార్కు, గజ్వేల్ కల్పక వనం అర్బన్ పార్కు అభివృద్ధి అంశాలపై అటవీ అధికారులు మంత్రికి వివరించారు. ఈ మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫారెస్ట్ డెవలప్మెంట్ ఫోటో సెషన్ తిలకించి, పలు సలహాలు, సూచనలు చేశారు. మంత్రి వెంట జెడ్పీ చైర్మన్ రోజాశర్మ రాజన్న సర్కిల్ సీసీఎఫ్- ఐఎఫ్ఎస్ బి.సైదులు, సిద్ధిపేట జిల్లా అటవీ శాఖ అధికారి కొత్తపల్లి శ్రీనివాస్, సిద్ధిపేట అటవీ క్షేత్రాధికారి సయ్యద్ ఇక్రముద్దీన్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి కొండపాక మండల ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ఇతర అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనమంతా ప్రజా సేవకులం

'ఒక మంత్రిగా, అన్నగా, తమ్ముడిగా, మీ కుటుంబ సభ్యుడిగా మీ వెంట మేముంటాం. మీతో మేమున్నాం. మనమంతా ఒక కుటుంబంగా చెప్పే ప్రయత్నమే ఈ వన భోజనాలు, ఆత్మీయ సమ్మేళనం' అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. 'మనమంతా ప్రజలకు సేవకులం. హోదాలు వేరు కావొచ్చు. ప్రజలకు సేవకులుగా ఉన్నాం. బాధ్యతలు వేరు. నిజంగా చెప్పాలంటే ప్రజలకు మనం జీతగాళ్లం. ప్రజలకు సేవకులుగా మనం వివిధ హోదాల్లో ఉన్నాం. మనందరిది ఒకే కులం, కుటుంబం. అదే వైద్య ఆరోగ్య శాఖ కులం. నూతన ఉత్సాహంతో పని చేద్దాం' అని అన్నారు. మర్పడగ శివారు తేజోవనం అర్బన్ ఫారెస్ట్ పార్కు లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వన భోజనాలు, ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో అట్ట హాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి మంత్రి హాజరయ్యారు. సిద్ధిపేట దేశానికి ఇద్దరు ముద్దుబిడ్డలను ఇచ్చింది. వారే కేసీఆర్, హరీశ్ రావులుగా డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి మంత్రి, డీహెచ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ కొండపాక ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

మార్క్సిజమే ప్రత్యామ్నాయం





- సమాజ మార్పునకు కషి చేసిన మహోన్నతుడు కారల్ మార్క్స్
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా మార్క్స్ జయంతి

నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి పెట్టుబడిదారి సమాజానికి మార్క్సిజమే ప్రత్యామ్నా యమని.. సమాజ మార్పునకు కషి చేసిన మహోన్నతుడు కారల్ మార్క్స్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. కారల్ మార్క్స్ 205వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కేవలం కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. మనుషుల మధ్య అసమానతలు తొలగించడానికి మార్క్స్ కషి చేశారన్నారు. అందుకే మార్క్స్‌ని ప్రపంచం గుర్తుపెట్టుకున్నదన్నారు. ప్రపంచవ్యాప్తంగా పీడితవర్గ ప్రజలకు పరిష్కారం చూపిన మహోన్నత వ్యక్తి కార్ల్‌మార్క్స్ అని కొనియాడారు. మార్క్స్ తన సహచరుడు యాంగిల్స్ కలిసి రూపొందించిన మార్క్సిస్టు సిద్ధాంతం నేటి పెట్టుబడిదారి సమాజంలో కచ్చితంగా ప్రత్యామ్నాయంగా నిలుస్తుందన్నారు. కార్ల్ మార్క్స్ ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శమని గుర్తు చేశారు. పెట్టుబడి దారి విధానాన్ని అంతం చేసేందుకు భవిష్యత్‌లో బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, ఏ.మాణిక్, జి.సాయిలు, నాయకులు యాదగిరి, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్ల్ మార్క్స్ ప్రపంచ మానవాళికి వేగుచుక్క

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

కార్ల్ మార్క్స్ ప్రపంచ మానవాళికి వేగుచుక్కలాంటివాడని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్ చెప్పారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ 205వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కారల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్త్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడన్నారు. ప్రస్తుత జర్మనీలోని ట్రియర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం ప్రవిణ్యత సంపాదించారు. మార్క్స్ కార్మిక వర్గం పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసి, సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటిత విప్లవ చర్య చేపట్టాలని వాదిస్తూ క్రియాశీలకంగా దాని ఆచరణ కోసం పోరాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, నాయకులు జాలిగపు శిరీష, కొండం సంజీవ్ కుమార్, కర్రల నవీన్, వంగ రవీందర్ రెడ్డి,తాడిశెట్టి ఆంజనేయులు, చెప్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో కేటీఆర్‌కు నిరసన సెగ





నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో కేటీఆర్ పర్యటన సందర్భంగా విపక్షాల నిరసన సెగ తగిలింది. శుక్రవారం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వెళుతున్నటువంటి మంత్రి కేటీఆర్ కాన్వాయిని యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిని, వారు చేసినట్టుగా చూపించుకొని ఆర్భాటాలు చేస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఎంతమంది నిరుపేదలకు అందించారని ప్రశ్నించారు. హుస్నాబాద్ లో అభివృద్ధి ఎక్కడ జరిగిందని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, కోహెడ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శీను, హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, అక్కన్నపేట యువతన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాష వేణి రాజు, విశ్వతేజ, తదితరులు ఉన్నారు.

సమ్మర్ బిజినెస్ ఢమాల్

ఎండా కాలం కాస్త వానాకాలమైంది. బండలు పగిలే ఎండలు పోయి చలికి వనికే రోజులొచ్చాయి. అకాల వర్షాలు అన్నదాతల్నే కాదు చిరువ్యాపారుల్ని సైతం నష్టపర్చాయి. సమ్మర్ సీజన్‌లో జరిగే వ్యాపారాలన్నీ ఢమాల్ అన్నాయి. ఫిబ్రవరి చివరి నుంచే ఎండల తీవ్రత షురూ అయి జూన్‌లో నైరుతీరుతుపవనాలు వీచే వరకు ఎండలు కాసేవి. ఈసారి పది రోజులు కూడా ఎండల తీవ్రత కనిపించలేదు. ఎండ వేడిమి, ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత కనిపిస్తలేదు. జ్యూస్, ఐస్‌క్రీమ్, కొబ్బరిబోండాలు, లస్సీ, చెరుకు, నిమ్మ రసాలకు గిరాకీ లేకుండా పోయింది. పుచ్చ, కర్బూజ, కూలర్లు, ఏసీల అమ్మకాలు సాగట్లేదు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అసమతుల్య వాతావరణ పరిస్థితుల వల్ల పలాన సీజన్ గీ సమయంలోనే వస్తుందనే గ్యారంటీ లేకుండా పోయింది. ఎండా కాలంలో వానలు కురవడం... వానాకాలంలో ఎండలు కాయడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది ఎండల ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. వడదెబ్బ మరణాలుండే ప్రమాదముంటుందని హెచ్చరించింది. వారం గడవక ముందే ఎండలు పోయి భారీ వర్షాలు పడడం మొదలైంది. మార్చిలో షురూ అయిన అకాల వర్షాలు మే మొదటి వారం వరకూ కురుస్తునే ఉన్నాయి. రోజూ వర్షాలు కురుస్తుండడంతో రెండు నెల్లగా సమ్మర్ సీజన్ బిజినెస్ ఏవీ నడుస్తలేవు. వాతావరణం చల్లబడడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయని జ్యూస్, చెరుకు రసాలు, పుచ్చకాయ, నిమ్మకాయల వ్యాపారాలు బాధపడుతున్నారు.

పడిపోయిన సమ్మర్ బిజినెస్

మే నెలలో 45 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలుండేవి. ఎండల తీవ్రత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేది. ఉపాధి హామీ పనులు, హమాలీ, కంపెనీ కార్మికులు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు బయటికెళ్లాలంటే జంకేది. తెల్లారేసరికి వేడి తీవ్రత మొదలై రాత్రి వరకు ఊపిరాడకపోయేది. ఉప సమనం కోసం ఇళ్లు, కార్యాలయాల్లో కూలర్లు, ఏసీలు పెట్టుకుని సేదతీరేది. చల్లటి నీటి కోసం ప్రిజులు, మట్టి పాత్రలు వాడేది. వాటిని కొనుగోలు చేసేందుకు దుకాణాల వద్ద బారులు తీరేది. ఎండా కాలంలో సమ్మర్ సీజన్ బిజినెస్ జోరుగా సాగడంతో దుకాణాలన్నీ కిటకిటలాడేవి. సీజన్‌లో సంపాదిస్తే ఏడాది పాటు వ్యాపారం నడవకపోయినా సర్వాలేదనే ధీమాతో ఉండేవాళ్లు. రోడ్లపై ఐస్‌క్రీమ్, చెరుకు రసాలు, వివిధ పండ్ల జ్యూస్, ఫ్రూట్ సలాట్, పుచ్చకాయ, కొబ్బరి బోండా, నిమ్మరసం, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్, పుదీనా జ్యూస్ వంటి వ్యాపారాలు జోరుగా సాగేవి. ఈ సీజన్‌లో మార్చి మొదటి వారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నారు. వారంలో ఐదారు రోజుల పాటు పగలు రాత్రి అనకుండా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణమంతా వానా కాలమా అనేలా మారిపోయింది. సమ్మర్ సీజన్ ప్రారంభం నుంచీ వానలు పడడం వల్ల గిరాకులే అవుతలేవని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, నర్సాపూర్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, రామాయంపేట వంటి పట్టణాల్లోనే కాకుండా మండల కేంద్రాల్లోనూ సమ్మర్ వ్యాపారాలు నడుస్తలేవు. ఎండలు కాస్తే ఈ సీజన్‌లో ఆయా వ్యాపార కేంద్రాల్లో ఒక్కో షాపులో 50 నుంచి వంద వరకు కూలర్ల విక్రయాలు జరిగేవి. ఏసీలు కూడా పదుల సంఖ్యలో కొనుగోళ్లుండేవి. వీటిని జిల్లా, ఆయా పట్టణ కేంద్రాల నుంచి మండల, గ్రామాలకు తీసుకెళ్లేందుకు ఆటో కార్మికులకు ఉపాధి లభించేది. కూలర్ల తయారీలో వేలాది మందికి పని లభించేది. రిపేర్ సెంటర్లు నడిచేవి. కూలర్లు, ఎస్సీలమ్మే షాపులన్నీ వెలవెల పోతున్నాయి. జ్యూస్ సెంటర్లు నడుస్తలేవు. ఎండల వల్ల జ్యూస్ సెంటర్లు బాగా నడిస్తే ఆయా ఫ్రూట్స్‌కు ధర లభించేది. ఐస్‌క్రీమ్ అమ్మకాలు జరగట్లేదు. జ్యూస్, ఐస్‌క్రీమ్ గిరాకులు తగ్గడం వల్ల ఐస్ ప్యాక్టరీల్లో ఉత్పత్తి తగ్గి కార్మికులకు పని తగ్గిందంటున్నారు. నిమ్మ, చెరుకు రసాలు, జ్యూస్ సెంటర్లు, ఫ్రూట్‌సలాట్, కొబ్బరి బోండాలు, పుచ్చకాయల వ్యాపారం పెట్టే అవకాశముంది. వర్షాల వల్ల గిరాకుల్లేక తీవ్రంగా నష్టపోయారు. రోహిణీ కార్తె ఎండల కోసం ఎదురు చూస్తున్నారు.

పుచ్చకాయ అమ్మకాలు తగ్గాయి: మహమూద్ అలీ

మార్చిలో వారంపది రోజులు పుచ్చకాయల అమ్మకాలు జరిగాయి. రూ.20 కిలో చొప్పున కాయల విక్రయం. పర్వాలేదు అనుకున్న సమయంలో భారీ వర్షాలు మొదలయ్యాయి. 45 రోజులుగా వర్షాలు కురుస్తనే ఉన్నాయి. మొదట్లో కాయ అమ్మకాలు జరిగాయి. తర్వాత వర్షాలతో వ్యాపారమే సాగట్లేదు. పండించిన రైతులు, వ్యాపారస్తులు అందరూ నష్టపోయారు.





- వర్షాకాలంగా మారిన ఎండాకాలం
- నడవని జ్యూస్, ఐస్, కొబ్బరిబోండా వ్యాపారాలు
- కూలర్లు, ఏసీల విక్రయాలే లేవు
- తీవ్రంగా నష్టపోతున్న చిరువ్యాపారులు
- మార్చి నుంచి దంచి కొడుతున్న వానలు
- చల్లబడిన వాతావరణంలో తప్పిన ఉక్కపోత

ఆశాల సమ్మె కేసు కొట్టివేయడం చరిత్రాత్మక విజయం

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు



నవతెలంగాణ-తొగుట

ఆశాల సమ్మెపై నమోదైన కేసు కొట్టివేయడం చరిత్రాత్మక విజయమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు అన్నారు. శుక్రవారం ఆశ సమ్మెపై నమోదైన కేసును సిద్ది పేట కోర్టులో కేసు కొట్టివేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 సంవత్సరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో 106 రోజుల ఆశ సమ్మె చేశారని తెలిపారు. పోరాటంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఆశాల పాద యాత్ర ప్రారంభించారన్నారు. ఆశాల సమ్మెను అణచి వేసేందుకు నాటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి కుక్కునూరుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద వందల మంది పోలీసులను మోహరించి, ఆశ పాదయాత్రపై విపరీతమైన లాఠీ చార్జి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్ బాబూరావు, నాటి సిఐటియు బాధ్యులు వడ్డే కృష్ణయ్యకరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆశ యూనియన్ అధ్యక్షురాలు ఎండి రబియా బేగం, ఆశ యూని యన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి తులసి తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఈఓ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన డీఈఓ వెంకటేశ్వర్లు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇంతకుముందు మంచిర్యాల జిల్లా డీఈఓగా పని చేసి.. బదిలీపై సంగారెడ్డి జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. కాగా శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వర్లు బాధ్యతలను స్వీకరించారు.

తడిసిన ధాన్యం కొంటాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ వెల్దుర్తి: అకాల వర్షంతో తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి రైతులనాదుకుంటామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెంద రాదని రైతులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధిలో మహమ్మద్ నగర్ తాండ లో స్థానిక సర్పంచ్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు మద్దతు ధర ఏ గ్రేడ్ రూ 2 0 6 0 బి గ్రేడ్ 2 0 4 0 ఇస్తుందన్నారు ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరిశీలించారు రైతులు అధైర్య పడద్దని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు అంతా ముందు మానేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి కి తాండ ప్రజలు మహిళలు సైతం జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆటపాటలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐకెపి పి ఎ పి యం శంకరయ్య జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి గొర్రె వెంకట్ రెడ్డి శ్రీధర్ గుప్తా తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మాటలు చెప్పడం రాదు.. చేతలు మాత్రమే తెలుసు





హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో నాకు మాటలు చెప్పడం రాదని చేతలలో పనులు చేయడం మాత్రమే తెలుసని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం డిపో గ్రౌండ్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ల వద్దకు వెళితే పని కావాలని అడిగితే గడప దాటకముందే పనిచేసే మంత్రులు ఉండడం గర్వకారణం అన్నారు. శనిగరం ప్రాజెక్టుకు నిధులు కావాలని కేసీఆర్ కలిస్తే రూ.22 కోట్లు విడుదల చేశారని, సింగరాయ ప్రాజెక్టుకు ఐదు కోట్లు మంజూరు చేశారని, మిడ్ మానేరు ఎడమ కాలువ ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలు 200 ఎకరాలు సస్యశ్యామలం అయ్యాయని అన్నారు. కాకతీయ కాలువ ద్వారా 6 గ్రామాలు దేవాదుల నుండి భీమదేవరపల్లి , ఎల్కతుర్తి మండలాలలో లో పదివేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయిందని సీఎం కేసీఆర్ తో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 161 గ్రామాలు హుస్నాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయనిఅన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన సిసి రోడ్లు పూర్తయ్యాయని, కొండాపూర్, వెన్నంపల్లి గ్రామాలకు అవార్డులు కూడా వచ్చాయని తెలిపారు. హుస్నాబాద్ మునిసిపాలిటీకి కూడా జాతీయ అవార్డు వచ్చిందన్నారు. రూ.10 కోట్లు, అడిగితే రూ.20 కోట్లు కేటీఆర్ ఇచ్చారని, అలాగే మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.12 కోట్లు కేటాయించారని చెప్పారు. కొత్తపల్లి నుండి జనగాం హైవే ఇవ్వాలని కేటీఆర్‌ను కోరగా వెంటనే మంజూరు చేపిస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రమణ , హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. సుధీర్ కుమార్, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణా రావు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

శుక్రవారం చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేలాదిమంది కార్యకర్తలు తరలి రావడంతో హుస్నాబాద్ గులాబీ మయంగా మారింది. గ్రామ గ్రామం నుండి నాయకులు కార్యకర్తలను ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించారు. ప్రజా ఆశీర్వాద సభకు 50 వేలకు పైగా జనం రావడంతో కార్యకర్తలు, అభిమానులలో నూతన ఉత్తేజ జరిగింది.

మంత్రి కేటీఆర్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్

పట్టణంలో పలు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరవుతున్న మంత్రి కేటీఆర్ ను ఇండోర్ స్టేడియంలో హెలిప్యాడ్ వద్ద సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ రమణ , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పుష్పం అందజేసి స్వాగతం పలికారు.

బ్యాడ్మింటన్ ఆడిన మంత్రి కేటీఆర్

మినీ స్టేడియాన్ని ఓపెన్ చేసిన మంత్రి కేటీఆర్ , జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, సతీష్ కుమార్ లతో కలిసి బ్యాడ్మింటన్ ఆడారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసిన సిద్ధిపేట సీపీ

హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా.. తిరిగిరాని లోకాలకు





- బస్సు, ఆటో ఢీ భార్యాభర్తల మృతి
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- ఒకే కుటుంబానికి చెందినవారి
- గంటపాటు జేసీబీతో మృతదేహాల వెలికితీత

నవతెలంగాణ కౌడిపల్లి

ఏడుపాయల దుర్గ భవానీమాత దైవదర్శనానికి వెళ్లి ఇంటికి వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తిరిగిరాని లోకాలకు వెళ్లిన సంఘటన కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గేటు వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన సప్పిడి నాగలింగరాజ్(36), అతని భార్య సప్పిడి రమ(33)తో పాటు వారి పిల్లలు సూరారంలోని సాయిబాబా నగర్ కాలనీలో అద్దెకు ఉంటున్నారు. నాగలింగరాజు జీవనోఉపాధి కోసం సూరారంలో ఉంటూ ఆటో డ్రైవింగ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆటో లో కుటుంబ సభ్యులతో పాటు మరో ముగ్గురి తో కలిసి గురువారం ఏడుపాయల దర్శనానికి వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో మహమ్మద్ నగర్ గేటు వద్ద టాటా ఏసీ ఆటో అదుపుతప్పి హైదరాబాద్ నుంచి మెదక్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో నాగలింగరాజ్, అతని భార్య రమ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వెంకటలక్ష్మి వైశాలి, అమృత, అవంతిక, లత, దర్శినిని అంబులెన్స్‌లో నర్సాపూర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ యాదగిరి రెడ్డి, సీఐ షేక్ లాల్ మదర్, ఎస్సై శివప్రసాద్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బలంగా ఢీకొనడంతో ఆటో, బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను జేసీబీ సహాయంతో వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనాథలైన ముగ్గురు ఆడ పిల్లలు

ప్రమాదంలో తల్లిదండ్రులు మృతి చెందడంతో ముగ్గురు ఆడపిల్లలు అనాథలయ్యారు. సంఘటనా స్థలంలో చూసిన వారంతా కంటతడి పెట్టారు. ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. తల్లిదండ్రులు మృతి చెందడంతో ముగ్గురు ఆడపిల్లలు బతుకు భారం అవుతుందని, కుటుంబ పోషణ ఇలా అని బంధువుల రోదనలు ఆస్పత్రి వద్ద మిన్నంటాయి.

నవతెలంగాణ
సంగారెడ్డి
శనివారం 06 మే 2023

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన వివిధ శుభకార్యాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని వధూవరులను, వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. మండలంలోని తుమకుంట సర్పంచ్, జహీరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు అల్లుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ కూడా పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, న్యాల్కల్ మండల జడ్పీటీసి భాస్కర్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మన్ దాసరి మచ్చేందర్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మొగుడంపల్లి మండల అధ్యక్షులు నారాయణ యాదవ్, సర్పంచు ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారిని కలిసిన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లా విద్యాధికారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను పటాన్‌చెరు మండలం ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రావులు మాట్లాడుతూ.. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావు ఆదేశాల తో నూతనంగా జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును ట్రస్మ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యజమానులు తక్కళ్లపల్లి ప్రమోద్.లింగ గౌడ్. ప్రశాంత్. వాసు. శ్రీనివాస్. సతీష్.అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన పీఆర్టీయూ మండల నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా నూతన జిల్లా విద్యాధికారిగా వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. కాగా పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకుల మానయ్య ఆధ్వర్యంలో అందోల్ మండల పీఆర్టీయూ సంఘం నాయకులు ఆయ న్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. నరోత్తం కుమార్, రాజమల్లు, నాయకులు మహేష్ చారి, అనిల్, నర్సింలు, మంజ నాయక్, ప్రసాద్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాతో ఖేడ్ డీపోకు మంచి ఆదాయం



నవతెలంగాణ-నారాయణఖేడ్

న్యాల్కల్ మండలంలో జరిగిన కుంభమేళాతో ఖేడ్ ఆర్టీసీ డిపోకు మంచి ఆదాయం వస్తున్నదని రీజనల్ మేనేజర్ సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా డిపో మేనేజర్ మల్లేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో క్రమేపి డిపో ఆదాయం రోజువారీగా రూ.11 లక్షల వస్తున్నదన్నారు. ప్రయాణికుల ఆదరణే (ఆక్యుపెన్సీ) లక్ష్యంగా సిబ్బంది సమిష్టి కృషితో డిపో అభివృద్ధికి అంకిత భావం తో పనిచేస్తున్నారన్నారు. ప్రతీరోజు ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్‌లు పర్యవేక్షిస్తూ ప్రయాణికుల అవసరాల కనుగుణంగా బస్సు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పెళ్లి ముహూర్తాలు ఉన్నందున వివాహది శుభాకార్యాలకు అద్దెకు ఇచ్చే బస్సులపై 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలకు రాధాకృష్ణ 7382830651, పిఆర్ఓ పాండు 9441071134, సహాయక మేనేజర్ 9494093486 లను సంప్రదించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జూనియర్ పంచాయతీ కార్యద ర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని.. తమ న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న జెపిఎస్ లకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శుల చేస్తున్న సమ్మెలో పాల్గొని.. వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జేపీఎస్‌ల డిమాండ్లకు సాన ుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రొబేషన్ కాలనీ సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మర ణించిన జేపీఎస్‌ల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ ఇవ్వాలని జీఓ నెంబర్ 317 తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జేపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి సీపీఐ' ముగింపు సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

మోడీ హటావో.. దేశ్‌కి బచావో పేరుతో గత కొన్ని రోజులుగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమ ముగింపు సభ నేడు (శనివారం) సదాశిపే టలో జరగనున్నదని.. ప్రతీ ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ.. మోడీ హాయంలో అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రతీయేడు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలనే తీసేశారన్నారు. మోడీ హాయంలో దేశం దివాలా అయిందని ఆరోపించారు. కాబట్టి ఆయన్ను గద్దె దించ డానికి మోడీ హటావో పేరుతో 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, రహిమాన్, షఫీ, రమేష్, నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి వినోద, రమేష్ పాల్గొన్నారు.

భవాని మాత విగ్రహ ప్రతిష్టపానలో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని కిషన్‌నాయక్ తాండా పంచాయతీలో సేవాలాల్ భవాని మాత విగ్రహ ప్రతిష్టపన ప్రారంభం కార్యక్రమంలో పూజశ్రీ సంగ్రామ్ మహారాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తండా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సేవాలాల్ భవాని మాత ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్ మాజీ సర్పంచ్, రాంచేందర్ మాజీ ఎంపీటీసీ, దేవి దాస్ టీచర్ శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో అంజిరెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మెన్, శ్రీను నాయక్, రాజు రాథోడ్, బాబురావు, బి రాజు, కిషన్ నాయక్ బంజారా జిల్లా అధ్యక్షులు, రాజు, అల్లభక్షి తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ స్లాబ్ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలో నిర్మిస్తున్న మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 1500 ఎస్ఎఫ్‌టీ స్లాబ్ వేయడానికి జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి ముందుకు వచ్చారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి స్వగృహంలో కలిసి ఆలయ కరపత్రాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయానికి విరాళం అందజేసినందుకు బాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కాజిపల్లికి చెందిన వేణు చారి లక్ష రూపాయల విరాళం అందించారు.

ఊట్లలో 10న అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 10 నుంచి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించ నున్నట్లు ఊట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కొరివి ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి నూతన ఆలయ ఉత్సవాలు ఈనెల 10న ప్రారంభమై 12 వరకు కొనసాగనున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవాలకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ జింకల రవీందర్,పాలకవర్గం ప్రతినిధులు పట్లోళ్ల శిల్ప మహేందర్ రెడ్డి, పూజారి శ్రీకాంత్, మంగలి లక్ష్మి అంజయ్య, సురేష్, లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

మామను హత్య చేసిన అల్లుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మామను దారుణంగా గొంతు కోసి హత్య చేసిన అల్లుడికి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. బీడీఎల్ సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన ఫకీర్ కాజా మియా (75)ను అతడి అల్లుడి ఫకీర్ సత్తార్ గతేడాది మే 18న కత్తితో దారుణంగా గొంతు కోసి హత్య చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా జిల్లా కోర్టు జడ్జి శశిధర్ రెడ్డి నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.500 జరిమానా విధించారు.

ఆరోగ్య మహిళా కేంద్రాలు
సమర్థవంతంగా నిర్వహించాలి

- రెఫరల్ కేసులను ఫాలోఅప్ చేయాలి
- ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఆరోగ్య మహిళా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత మెడికల్ ఆఫీసర్లకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో ఆరోగ్య మహిళ, కంటి వెలుగు, ధాన్యం కొనుగోళ్ల పురోగతి, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతీ మంగళవారం జిల్లాలో ఏర్పాటు చేసిన నాలుగు ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా ప్రత్యేకించి మహిళ లకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఆయా రిఫరల్ కేసులకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి లో ట్రీట్మెంట్ అందిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఆరోగ్య మహిళ కేంద్రాలలో 2,849 మంది మహిళలను పరీక్షించామని తెలిపారు. 175 రిఫరల్ కేసులను గుర్తించి, 133 కేసులకు సంబంధించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మిగతా 42 కేసులకు సంబంధించి ఫాలప్ చేయాలని సంబంధిత ఆరోగ్య మహిళా కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రాలలో గుర్తించిన రెఫరల్ కేసులను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపని సంబంధిత డాక్టర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిఫరల్ కేసులలో వారికి ట్రీట్మెంట్ అందించే వరకు పూర్తి బాధ్యత మెడికల్ ఆఫీసర్లదేనని స్పష్టం చేసారు. ఝరాసంఘం ఆరోగ్య మహిళా కేంద్రంలో ఒక కేసులో బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించి, సంబంధిత మహిళకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాన్సర్ సోకిన బ్రెస్ట్ ను తొలగించారని, తదుపరి చికిత్స కు హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లాలో 18 ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరు కంటి వెలుగు శిబిరాల్లో పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈనెల 4వ తేదీ నాటికి సంగారెడ్డి జిల్లాలో 10,01,266 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్టు కలెక్టర్ తెలిపారు. 74,902 మందికి రీడింగ్ గ్లాసులను ఇచ్చామని, 44,448 మందికి ప్రెస్క్రిప్షన్ గ్లాసులను అందజేశామన్నారు. ఇదే స్ఫూర్తితో వైద్యులందరూ పని చేయాలని సూచించారు.



ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి..

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాఫీగా జరగాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోళ్లు సజావుగా పూర్తయ్యేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఉండాలన్నారు. రైతులు విక్రయించిన ధాన్యం, రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ గాయత్రీ దేవి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, సివిల్ సప్లైస్ సంస్థ డిఎం సుగుణ బాయ్, పౌరసరఫరాల శాఖ అధికారిని వనజాత, డాక్టర్ శశాంక్ పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికి ఎమ్మెల్యే సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని జంగంపేట గ్రామానికి చెందిన గడ్డమీది సత్యమ్మ, ఎల్లయ్య దంపతుల కుమారుడు గడ్డమీది ప్రదీప్ కుమార్ వివాహానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పదివేల రూపాయలు సాయంగా అందించారు. శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు ఈ సాయాన్ని సదరు కుటుంబానికి అందజేశారు. ఈ మేరకు జంగంపేట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శేరికారి గోవర్ధన్ రెడ్డి కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఐదు వేల రూపాయలు సాయంగా అందించారు. జగంపేట ప్రజా ప్రతినిధులు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జంగంపేట సర్పంచ్ జోగు వెంకటయ్య, ఉపసర్పంచ్ శేరికారి గోవర్ధన్ రెడ్డి,వెంకటరామిరెడ్డి మహేందం రెడ్డి, గంగారెడ్డి, బుచ్చిరెడ్డి, మదు, పెంటయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎం సహాయనిది గొప్ప వరం



నవతెలంగాణ-హత్నూర

నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది ఒక గొప్ప వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కాసాల గ్రామానికి చెందిన పూసల రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరింది. కాగా ఆమెకు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2,50,000 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్ఓసి చెక్కును శుక్రవారం వెల్దుర్తి మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో రాములమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సునీత లక్ష్మారెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణల రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

20 రోజులుగా నేలపైనే కరెంటు వైర్లు..

- గత నెలలో నేలకొరిగిన స్తంభాలు.. తెగిపడిన విద్యుత్ వైర్లు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కొండాపూర్

గత నెలలో కురిసిన అకాల వర్షాలకు మండలంలోని పలువురి రైతుల పొలాల్లో 4 కరెంటు స్తంభాలు విరిగి.. తీగలు భూమిపై పడ్డాయి. ఇది జరిగి 20 రోజులకు పైగా అవుతున్నప్పటికీ.. విద్యుత్ శాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం సరికాదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి అన్నారు. తీగలు తెగిపడిన పొలాల్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పర్యటించి.. అనంతరం వారు మాట్లాడారు. కరెంటు స్తంభాలు విరిగి.. తీగలు నేలపై పడి గత 20 రోజులకు పైగా అవుతున్నా.. విద్యుత్ అధికారుల పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ విషయమై పలుమార్లు వారికి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారన్నారు. 20 రోజుల నుంచి కరెంటు లేక బోర్ మోటార్లు నడవక పోవడంతో.. మిగిలిన కాసింత పంటలూ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటు ప్రకృతి బీభత్సం, ఇటు అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు కన్నీరే మిగిలుతున్నదన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి స్తంభాలు ఏర్పాటు చేసి.. వైర్లు బిగించాలన్నారు. లేనియెడల రైతులను సమీకరించి రైతుసంఘంఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అబ్దుల్ ఖాదర్, ల్యాఖత్ అలీ, చంద్రశేఖర్, రఫీయోద్దిన్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ వెంటనే భర్తీ చేయడంతో పాటు.. పదోన్నతులు, బదీలలను తక్షణమే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డివిజన్ స్థాయి సమావేశం శుక్రవారం అంబేద్కర్ భవన్ నారాయణఖేడ్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తామని నిర్ణయించడం అభినందనీయమన్నారు. అలాగే బ్యాగులు, షూస్ కూడా పంపిణీ చేస్తే.. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసినట్టు ఉంటుందన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు.. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతికొక గది ఉండేటట్టు తీర్చిదిద్దాలన్నారు. హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్‌ల కొరతను తీర్చడానికి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమాన్ని వేగిరం చేసి, మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం మిగతా అన్ని పాఠశాలలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఈ ప్రక్రియ అంతా ఈ వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జే.కాశీనాథ్, జిల్లా కార్యదర్శులు ఏషప్ప, ఎం.నరసయ్య, నాయకులు హరిసింగ్,అంజయ్య, అప్పారావు, రాములు, హనుమాన్లు, విట్టల్, దేవదానం, గోవింద్, రవికుమార్, రాజ్కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ పౌర్ణమి జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-హత్నూర

గుండ్లమాచునూర్ గ్రామంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో వైశాఖ పౌర్ణమి.. బుద్ధ పౌర్ణమిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.చంద్రయ్య హాజరై బుద్ధ జయంతిని నిర్వహించారు. అనంతరం ఆయన మాటాడుతూ.. గౌతమ బుద్ధుడు సంపన్న కుటుంబంలో పెరిగిన ప్పటికీ.. ప్రపంచంలో అతను చూసిన బాధలు ఆయన్ను ఎంతో తీవ్రంగా కలవరపెట్టాయన్నారు. అందుకే 29 ఏండ్ల వయస్సులో సంపన్న జీవితాన్ని విడిచిపెట్టి.. రాజభవనాన్ని విడిచి పెట్టి ఆధ్యాత్మిక అన్వేషణను ప్రారంభించాడ న్నారు. జ్ఞానోదయం కోరుతూ మానవ బాధలను అంతం చేయడానికి ఒక మార్గాన్ని కనుగొన్ననాడన్నారు. బాధలను ఎలా అధిగమించాలో తెల్సుకుని.. తన జీవితాంతం ఇతరులకు కరుణ, బుద్ధి బోధించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమోళ్ల నర్సింగ్ రాజ్, గ్రామాధ్యక్షులు వెంకటేష్, సిఐటీయూ నాయకులు బిక్షపతి, రాజు, రామ కృష్ణా, బాలయ్య, ముత్యాలు, మల్లేశం, గోరెమియా, నాగరాజు, విజయ్, సాయి, యదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరైన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-జిన్నారం

సోలక్‌పల్లి ప్రభాకర్‌గౌడ్ కుమారుడు రణధీర్‌గౌడ్ వివాహం మండల కేంద్రమైన జిన్నారం- ఊట్ల శివారులో గల స్థానిక ఎన్‌ఆర్ఎస్ గార్డెన్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు ప్రజా ప్రతినిధులు పలువురు హాజరై నూతన వధూ వరులను అశ్వదించారు. ఈ శుభకార్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల మాజీ జెడ్పిటిసి కొలను బాల్రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, రమేష్, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్‌రెడ్డితో పాటుగా వివిధ గ్రామాల సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, పలువురు నాయకులు జిన్నారం ఎంపీడీవో రాములు బృందం తదితరులు పాల్గొన్నారు.

ఔరంగనగర్ పంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని ఔరంగనగర్ గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామ పంచాయతీ భవనం, రూ.5 లక్షల సీడీపీ నిధులతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సర్పంచ్ బిపాషా హైదర్ పటేల్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ గిరిజన తాండాకు గ్రామపంచాయతీతో పాటు జనాభా ప్రతిపాదికన గ్రామ పంచాయతీల సంఖ్య పెంచడంతో పాలనాపరంగా ఎంతో సౌలభ్యం కలుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు నారాయణ యాదవ్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, ఇప్పెపల్లి చైర్మెన్ దాసరి మచ్చేందర్, సర్పంచ్‌లు హాబ్సి రాజు, తిమోతి, ప్రసాద్, కృష్ణ, నాయకులు మిథున్ రాజ్, పాండురంగారెడ్డి, హుస్సేన్ ఖాన్‌సాబ్, మాజీ ఎంపీటీసీ కే సిద్దాన్న, మస్తాన్ పష, రాములు, గ్రామ అధ్యక్షులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కల్లాల్లోనే..

- ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి



నవతెలంగాణ-హత్నూర

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. అది ప్రకటనలకే పరిమితం అయిందని.. నేటికీ కల్లాల్లోనే రైతులు ధాన్యం నిల్వకున్నదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.యాదవరెడ్డి అన్నారు. మండ లంలోని బోరపట్ల, నస్తీపూర్ కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొంటామని చెప్పినప్పటికీ.. అది పత్రికా ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. స్వయానా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పి ఐదు రోజులు గడిచినా.. ఇంకా కొను గోలు కేంద్రాల వద్ద రైతులు రెండు, మూడు రోజులపాటు పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తేమశాతం పేరుతో మూడ్రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల వద్ద రైతు లు వడ్లు ఆరబెడుతున్నారన్నారు. అయితే అకాల వర్షాలు పడుతుండడంతో అవి తిరిగి తడుస్తున్నాయని వాపోయారు. రైతులకు కనీసం టార్పాలిన్ కవర్లు కూడా ఇవ్వకపోవడంతో.. ధాన్యం మొత్తం తడుస్తున్నదన్నారు. ఇంకోపక్క వర్షానికి వందల ఎకరాల్లో పొలాల్లోనే వడ్లు మొత్తం నేల రాలితే.. పంటనష్టం వేయడానికి వచ్చిన అధికారులు 20శాతం మేర నష్టం జరిగిందని పైపైన అంచనా వేస్తున్నారన్నారు. కానీ ప్రత్యక్షంగా పొలం వద్దకు వెళ్లి చూస్తే 80 శాతానికి పైన వడ్లు రాలాయన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు కేంద్రానికి వచ్చిన వడ్లను తేమ శాతం చూడకుండా డైరెక్ట్‌గా కొనాలన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.20,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనియెడల రైతుస ంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజయ్య నాయకులు రామాంజ నేయులు రైతులు ప్రభు, రాములు, నర్సింలు, అంజయ్య పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రెటరీల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

పంచాయతీ జూనియర్ సెక్రెటరీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద జూనియర్ పంచాయతీ సెక్రెటరీల నిర్వహించిన సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. గత 8 రోజులనుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరి ంచకపోవడం విచారకరమన్నారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్నీ కార్మిక, ఉద్యోగ సంఘాల మద్దతు కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తమని హెచ్చరించారు. పరీక్ష పెట్టి, సెలెక్ట్ చేసి, ప్రొబేషనరీ పీరి యడ్ అయినప్పటికీ ఎందుకు రెగ్యులర్ చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే పర్మనెంట్ ఆర్డర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : సమస్యల పరిష్కారం కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన 8వ రోజు నిరవధిక సమ్మెలో జూనియర్ కార్యదర్శుల కుటుంబ సభ్యులు, చిన్నారులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తమ వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని సమ్మెలో పాల్గొన్నవారు డిమాండ్ చేశారు.

19వ రోజుకు వీఓఏల నిరవధిక సమ్మె





నవతెలంగాణ-జహీరాబాద్

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి.. వారి సమ్మెను ప్రభుత్వం విరమింపజేయాలని పీసీసీ నాయకులు వై.నరోత్తం డిమాండ్ చేశారు. జహీరాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట 19 రోజు వీవోఏలు శుక్రవారం చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తీర్చి ఎవ్వరూ రోడ్ల పైకి రాకుండా చేస్తానని చెప్పిన సీఎం కేసీఆర్.. 2014 నుండి నేటి వరకు ఉద్యోగుల సమస్యలను తీర్చకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వీవోఏలను వెంటనే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి.. రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ నిరసనలో రాజు నాయక్,యూత్ కాంగ్రెస్, మోహన్‌రెడ్డి, మహ్మద్ షరీఫ్, సురేష్,పెంటన్న, సామెల్, చెంగల్ జైపాల్, అనీఫ్, షాహిద్ వీవోఏలు పాల్గొన్నారు.

జోగిపేట : ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరింది. వారి నిరవధిక సమ్మెకు శుక్రవారం అన్నా సాగర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి దుర్గమ్మ స్వయం సహాయక సంఘాల సభ్యులు మద్దతు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండలాధ్యక్షులు మల్లన్న, వీఓఏ లు ఆంజనేయులు విజయ స్వప్న లక్ష్మి సువర్ణ సుప్రియ చంద్రిక వీరమని బి అశోక్, ఎం అశోక్, పోచయ్య, బాలయ్య, లాయక్, భాగయ్య, ఫహీం, హర్షమానస అఫ్సర్, గోపాల్ రేణుక పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
శనివారం 06 మే 2023



రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత

జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాదాన్యతనిస్తూ వారి అభివృద్ధికై అనేక నిధులను మంజూరు చేసి ఆదుకుంటున్నట్టు మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జెడ్పీ క్యాంపు కార్యాలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీడిపల్లి గ్రామానికి ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేసి ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వెంకటేశ్, రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, మంగ్యానాయక్, మహెందర్‌గౌడ్, నరెందర్, సాయింరాంగౌడ్, నామకృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, స్వామి, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మెదక్ రూరల్

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రమేష్ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మెదక్ మండలం మాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ధాన్యంపై టార్పాలిన్లు కప్పి ఉంచాలని, తడిసిన ధాన్యం ఆరబెట్టి, తాలు లేకుండా నాణ్యాతా ప్రమాణాలకనుగుణంగా తేవాలని సూచించారు. కేంద్రంలో అవసరమైన మరో ప్యాడి క్లినర్ యంత్రాన్ని వెంటనే పంపిస్తామన్నారు. కేంద్రం నిర్వాహకులు కూడా టాబ్ ఎంట్రీ త్వరితగతిన చేసి రైతులకు డబ్బులు ఖాతాలో పడేలా చూడాలన్నారు.

కోటి 47 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో రికార్డు

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోనే కోటి 47 లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడితో రికార్డు సృష్టించినట్టు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మండలంలోని మల్కాపూర్, యావాపూర్, దాతర్‌పల్లి, గుండ్రెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వార గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేసి రెండు రోజుల్లో రైతులకు డబ్బులను అందజేస్తుందని, రైతులు అనవసరంగా దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూచించారు. అకాల వర్షాలకు పండిన పంట తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు కూడా ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఏపీఎం రుక్మిణి, సర్పంచ్‌లు మన్నె మహాదేవి నవీన్, శ్రీలతా రాజిరెడ్డి, శేరి నర్సింహరెడ్డి, ఎంపీటీసిలు పంజాల వెంకటమ్మ, సంతోష్‌రెడ్డి, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పి. అంజనేయులుగౌడ్, ఐకేపి సీసీ గోవింద్‌లతో పాటు పార్టీ నాయకులు, ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నడిమి తండాలో కంటి వెలుగు శిబిరం



నవతెలంగాణ-చేగుంట

అంధత్వాన్ని పారదొలాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందని సర్పంచ్ స్వాతి శ్రీనివాసులు అన్నారు. చేగుంట (ఉమ్మడి) మండలం నడిమి తండా గ్రామంలో రెండో విడత ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీటీసీ హెూలియా నాయక్ కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి పరికరాలను పరిశీలించారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కళ్ళు లేకుంటే ప్రపంచమే గుడ్డిగా కనిపిస్తుందన్నారు. కళ్ళే శ్రీరామరక్ష అని, ప్రతి ఒక్కరు కంటి వెలుగును ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గరుడ గంగా పుష్కరాల్లో భక్తుల పుణ్యస్నానాలు

నవతెలంగాణ-కొల్చారం



గరుడ గంగా పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం గరుడ గంగా మంజీర పుష్కరాల్లో కొల్చారం మండలానికి చెందిన భక్తులు జహీరాబాద్ రాఘవపూర్ సమీపంలో ప్రవహిస్తున్న నదీ తీరంలో కుంభమేళ మహెూత్సవ వేడుకల్లో భాగంగా పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు గరుడగంగ సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తి రిమాండ్

నవ తెలంగాణ-మెదక్ టౌన్

మహిళ మెడలోంచి పుస్తెలతాడు లాక్కొని పారిపోతుండగా చుట్టుపక్కల ప్రజలు పట్టుకొని నిందితున్ని పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ హాస్పిటల్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన కౌసల్య ఎంసీఏ హాస్పిటల్ వద్ద ఉండడంతో ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును చిన్న శంకరంపేట్ గ్రామానికి చెందిన మాసాయిపేట వెంకట రాములు అనే వ్యక్తి లాక్కొని పారిపోతుండగా ఆమె గట్టిగా అరవడంతో చుట్టుపక్కల ఉన్న వారు నిందితుని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. నిందితుడి నుంచి మూడు తులాల పుస్తెల తాడును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

నవతెలంగాణ-మర్కుక్



యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా మర్కుక్ మండలం గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ శుక్రవారం ఆయనను కలసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదవ సంఘం ములుగు మండల యాదవ సంఘం ఉపాధ్యాక్షులు మారబోయిన బాబు యాదవ్,గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి హల్ గ్రామ కోఆప్షన్ సభ్యులు బూడిద చంద్రమౌళి గౌడ్‌లు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల యాదవ సంఘం మండలాధ్యక్షులు నూనే వెంకటేష్ యాదవ్,యువజన విభాగం అధ్యక్షులు మల్లంపల్లి చంద్రం, నాయకులు తదితరులున్నారు.

ప్రతి ఒక్కరు భక్తి భావన అలవర్చుకోవాలి

పెద్దమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉంటాయి
మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి : ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలని ఆలయాలు శాంతికి నిలయాలు అని పెద్దమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉంటాయని మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతా రెడ్డి అన్నారు. మండల పరిధిలో శెట్టిపల్లి కలాం గ్రామంలో మూడు రోజులపాటు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పాలుపంచుకొని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆలయాలు నిర్మాణం చేపట్టి నిత్య దూప దీప నైవేద్యం ఆచరించాలన్నారు. నిత్య దూప దీపం వలన మనసు ప్రశాంతత కలిగి ఈర్ష ద్వేషాలు లేకుండా గ్రామంలో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో నవ్వుతూ పలకరింపుతో మంచి వాతావరణంలో జీవితం గడుపుతారన్నారు అంతకు ముందు వేద పండితులు పూర్ణకుంభంతో ఎదురేగి ఆలయంలోనికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పడిగ నరసింహులు, చెంది నర్సింలు, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, తదితరులు పాలశ్రీన్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగలా మార్చిన సీఎం

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి తీసుకువస్తున్న అనేక సంక్షేమ పథకాలతో చేట్టిన సాగునీటి ప్రాజెక్టులతో రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగలా మార్చారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ఎక్కడా లేని విధంగా పంటలు పండుతున్నాయని వేసవి కాలంలో కూడా కాలువలు మత్తడులను దూకిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రైతులకు రైతు భీమా, రైతు బంధు, ఉచిత విద్యుత్ వల్లనే రాష్ట్రంలో రైతులు ఆనందంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మా కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివ్వపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వీరేశ్, గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డిలతో పాటు గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఆర్ఎస్

ప్రియాంక గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి జగదీశ్వర్ రావు



నవతెలంగాణ-నర్సాపూర్

రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి జగదీశ్వర్ రావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగులు రోడ్డున పడ్డారన్నారు. పేపర్ లీకేజీలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్బీనగర్‌లోని సరూర్ నగర్ లో విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానని కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. ఇంటికో ఉద్యోగం కాదు కదా ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. అటు తర్వాత రెండవసారి ఎన్నికలో నిరుద్యోగ యువతకు రూ.3,016లు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులను విస్మరించి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదన్నారు. 1200 మంది విద్యార్థుల బలిదానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా పరీక్షల పేపర్లను లీకేజీలు చేస్తూ నిరుద్యోగ యువకులతో ప్రభుత్వం చెలాట మాడుతుందన్నారు. పారదర్శకత లేని అసమర్ధత కేసిఆర్ పాలన వైఖరి వల్ల పేపర్ లీకేజీలతో అయోమయంలో ఉన్న 45 లక్షల మంది నిరుద్యోగ యువతకు అండగా మన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8న సరూర్ నగర్ విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు విద్యార్థి నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర భూపతి నర్సిరెడ్డి, ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, ఆంజనేయులు గౌడ్, తదితరులు ఉన్నారు.

భవిష్యత్ తరాలు బతికేటట్టు తెలంగాణ అభివృద్ధి

గ్రామాలలో కాంగ్రెస్ బీజేపీ నాయకులతో చర్చ పెట్టండి
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సాధించుకున్న తెలంగాణలో భవిష్యత్తు తరాలు బతికేటట్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరమని ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచ్ ఎంపీటీసీ ప్రతి ఒక్క ఎన్నిక ఈ సంవత్సరంలోనే జరుగుతాయన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ బీజేపీ నాయకులతో చర్చ పెట్టాలన్నారు. తెలంగాణలో అభివృద్ధిపై విమర్శించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు చేయి పట్టి కారులో ఎక్కించుకొని తీసుకెళ్లండన్నారు. తెలంగాణ పక్కనే ఉన్న మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటకలో 400 పెన్షన్, 6 గంటల కరెంటు కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. రోడ్లపై కారులో వెళ్తుంటే గుంతలమయంగా ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అలాంటి దుస్థితి లేదన్నారు. చతిస్‌ఘడ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనని పరిస్థితి నెలకొందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో గీత గీసి చర్చ పెట్టాలని కార్యకర్తలను కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 2000 పెన్షన్, రైతు సంక్షేమ కోసం రైతుబంధు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా అందిస్తున్నామన్నారు. ఆడపిల్లలకు అండగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టరాన్నరు. కాంగ్రెస్, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఏమి అభివృద్ధి చేశారో చూసుకోవాలన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో సామాన్య ప్రజలకు మేలు

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఉచిత వైద్య శిబిరాలతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలో గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకే వచ్చి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునే విధంగా పరీక్షలను చేసి ఉచితంగా మందులను ఇస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ స్థాయిలో అప్‌గ్రేడ్ చేసి మంచి వైద్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సౌకర్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పోతారం గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో పాల్గొని గ్రామ చిత్రపటాన్ని తిలకించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఇంటింటికి మరుగుదొడ్డిని వాడుతున్నారా లేదా, అలాగే గ్రామంలోని వీదులలో స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజి ఆసుపత్రి వైద్య సిబ్బందితో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మా కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివ్వపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వీరేశ్, గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఐకేపి ఏపీఎం పెంటాగౌడ్, ఏపీవో ఆదినారాయణలతో పాటు మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ నాయకులు గురువారం రాత్రి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి నుంచి స్థానిక నాయకులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. గ్రామీణ స్థాయి నాయకులను కూడా పోలీసులు అర్ధరాత్రి అరెస్టులు చేశారు.

అక్రమ అరెస్టులు సరికాదు

మంత్రి కేటీఆర్ పర్యటన ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటామని ప్రకటించినప్పటికీ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంకచందు, సీపీఐ రాష్ట్ర నాయకులు గడిపే మల్లేష్, రాష్ట్ర మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అరెస్టులో హుస్నాబాద్ టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, హుస్నాబాద్ మాజీ ఎంపిటిసి ఎండి హసన్, జిల్లా జాయింట్ మాజీ కన్వీనర్ వెన్నరాజు, ఎస్టి సెల్ బిక్యా నాయక్, యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విద్యా సాగర్, నగేష్, మార్వాక గణేష్, బూరుగు సతీష్ మూడిక ప్రశాంత్ రమేష్ నాయక్, బీజేపీ జిల్లా కోశాధికారి కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణు యాదవ్, మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరా చారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, కోహెడ కార్తిక్,రైన నాయక్, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట


రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి, విద్యార్థులకు కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆత్మగౌరవ యాత్రలో భాగంగా శుక్రవారం రాంపూర్, పొలంపల్లి గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళా ఆడపడుచులకు గ్యాస్ రూ, 500 ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గ్రామ ప్రజలు తెలుసుకోవాలని, దుబ్బాక నియోజకవర్గం ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఏ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎన్నికలు వస్తున్నాయి అందరు నాయకులు వస్తారు. ప్రజలందరూ ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమను గెలిపిస్తే ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ. సీనియర్ నాయకులు వడ్ల నవీన్, కాశబోయిన శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, కొండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బండారి గంగాధర్ సేవలు అభినందనీయం

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పిల్లుట్ల గ్రామంలో బండారి గంగాధర్ జన్మదిన వేడుకలను బండారి గంగాధర్ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా బండారి గంగాధర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది వద్ద ధనం ఉన్నా ఖర్చుపెట్టే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని, అందులో బండారి గంగాధర్ ఒకరని గుర్తు చేశారు. బండారి గంగాధర్ చేస్తున్న సేవా



కార్యక్రమాలకు తన అండ ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు పిల్లుట్ల గ్రామం నుంచి జన్మదిన వేడుకలు జరిపే స్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్పొరేషన్ చైర్మన్ దేవేందర్ రెడ్డి సర్పంచుల పూర్వం రాష్ట్ర అధ్యక్షులు భూమన్న యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ , ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యం తదితరులు ఉన్నారు. అదేవిధంగా బండారి గంగాధర్ జన్మదిన సందర్భంగా నియోజక వర్గంలోని పార్టీలకు అతీతంగా నాయకులు తరలివచ్చి బండారి గంగాధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చేగుంట : ఐకేపీ, వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసిన కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మక్క రాజుపేట గ్రామం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన వరి దాన్యం వడగండ్ల వర్షాలకు నష్టపోకుండా ప్రతి గ్రామంలో ఐకేపీ, పిఎసిఎస్ సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రైతులు తాము పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా, కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం అమ్ముకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు కొనుగోలు కేంద్రాలు పెట్టి ఆదుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపిటిసి కవిత విశ్వేశ్వర్, ఐకెపి ఎపిఎం లక్ష్మీ నరసమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, సిసి అంజనాయక్, మాజీ సర్పంచ్ అర్జున్, వార్డు సభ్యులు, రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం సాయవ్వ కూతురు సౌజన్య వివాహానికి జాల లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు జాల సాయిబాబా శుక్రవారం పుస్తె మట్టెలు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సహాయంతో గడ్డం సాయవ్వ కూతురు సౌజన్యకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజుల సిద్దగౌడ్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాములు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొగ్గుల రాములు ముదిరాజ్ సంఘం నాయకులు పోచయ్య ముదిరాజ్ సాయిబాబా, ముదిరాజ్ బిక్షపతి, ముదిరాజ్ యాదగిరి, ముదిరాజ్ రాములు, ముదిరాజ్ గ్రామ పెద్దలు,ముదిరాజ్ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రటరీలకు సర్పంచ్ సంఘీభావం

నవతెలంగాణ-చేగుంట



నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తానని ప్రభుత్వం మాట తప్పిందని సర్పంచ్ కొటారి అశోక్ అన్నారు. చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ గ్రామపంచాయతీ కార్యాలయానికి పాలకవర్గంతో కలిసి తాళం వేసి తన మద్దతు తెలిపామన్నారు. గత ఎనిమిది రోజులుగా చేస్తున్న శాంతియుత సమ్మెను ప్రభుత్వం వారి గోడు అర్థం చేసుకొని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాక స్వామి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాలాధారణ స్వాములకు అన్నదానం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని శ్రీ గాయత్రి మాత ఆలయంలో శుక్రవారం హనుమాన్ గురుస్వామి ఆకుల మహేష్ ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు. హనుమాన్ స్వాములు భజన కీర్తనలతో ఆలయం మార్మోగింది. అనంతరం హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు బ్రహ్మం, హనుమాన్ స్వాములు రవీందర్ రెడ్డి, ఆకుల రాజు, వెంకట్, మహేందర్ గౌడ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
సిద్దిపేట
శనివారం 06 మే 2023



దేశానికి కాబోయే ప్రధాని కేసీఆర్

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవ తెలంగాణ-మద్దూరు

భారతదేశానికి సీఎం కేసీఆర్ కాబోయే ప్రధాని అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు దూళ్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ పండుగకు ఎమ్మెల్యే హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేశవ్యాప్తంగా చేసేందుకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు పంట నష్టపరిహారం ప్రతి రైతుకు ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచ్ తాళ్లపల్లి రాజమ్మ ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి సాగర్, టిఆర్ఎస్ మండల నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, కో ఆప్షన్ మెంబర్ తాళ్లపల్లి రాజు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయాలి

- బీజేపీ సీనియర్ నాయకులు ధరం గురువా రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ సంగారెడ్డిలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు ధరం గురువా రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లి ప్రేమ కారణంగా 30 లక్షల మంది యువతకు ఉపాధి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే లక్షలాది యువతకు ఉద్యోగలొస్తాయని పేదోల్ల బతుకులు బాగుఅడుతాయని ప్రాణ త్యాగం చేసిన ఇషాంత్ రెడ్డి ఆత్మ ఘోష వేయిలాది గొంతుకలతో వినిపించటానికి ఉమ్మడి మెదక్ జిల్లా యువత సంగారెడ్డికి రావాలన్నారు.

పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు

- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చునని, లక్ష్యాన్ని చేరాలంటే సరైన గోల్ పెట్టుకోవాలని, జీవితంలో ఒడుదుడుకులు సహజంగా ఉంటాయని, ఏదో ఒక రోజు అనుకున్న లక్ష్యాన్ని చేరొచ్చని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. పట్టణంలోని వీఏఆర్ గార్డెన్‌లో ప్రతిభ డిగ్రీ, పీజీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ నేతృత్వంలో విద్యార్థులతో రూపొందించిన సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి వీడియోను శుక్రవారం సాయంత్రం మంత్రి హరీశ్ రావు ఆవిష్కరించారు. ఇన్ స్పైర్, ఇగ్నైట్ సంస్థ ప్రతినిధి రంజిత్, బృందం వారిచే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మోటివేషన్ క్లాస్, పర్సనల్ డెవలప్మెంట్ స్కిల్స్ కార్యక్రమం అక్కడి వారందరినీ ఆకట్టుకున్నది. కార్యక్రమం అక్కడి విద్యార్థులందరిచేత తల్లిదండ్రుల జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి కంటతడి వచ్చేలా చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనం సమాజంలో ఎంత గొప్పగా ఎదిగితే మీ జీవితంలో తల్లిదండ్రులకు మీరిచ్చే గౌరవం అదే అందుతుందని, మన తల్లిదండ్రులు సమాజంలో తల ఎత్తుకునేలా చేస్తే అదే మనమిచ్చే రుణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. అమ్మ, నాన్నలు మన నుంచి ఆశించేది ప్రేమ మాత్రమేనని, మనం సమాజంలో గొప్ప వ్యక్తిగా గుర్తించబడితే మన తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలంటే వారి ఆశయాలు మనం నెరవేర్చాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో ఉంచే సంస్కృతి మంచిది కాదని, అలాంటి వారు పిల్లలు కారని, మన భారతీయ సంస్కృతి దేశంలో అత్యంత గొప్పదని, పాశ్చాత్య దేశాల మోజులో పడొద్దని హితవుపలికారు. ఈ వ్యక్తిత్వ వికాస సందేశం వల్ల చాలా మందిలో గుణాత్మకమైన మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అమ్మ, సిద్దిపేట నా కుటుంబంగా భావించి, దేశంలో ఎక్కడికి వెళ్లినా.. ఏదైనా కొత్త రకం చూసినా నా సిద్దిపేట కుటుంబానికి ఏర్పాటు చేయాలనే ఆలోచన తనలో ఉంటుందని, అప్పుడే నాకు నిజమైన సంతృప్తి ఉంటుందని మంత్రి అన్నారు. సమయం చాలా విలువైనదని, సమయాన్ని సద్వినియోగ పర్చుకుంటేనే మీరు మీ జీవితంలో గొప్ప వారవుతారని, అప్పుడే చరిత్రలో మనం చేసిన మంచి పనులు ఎప్పటికీ మిగిలిపోతాయని విద్యార్థులకు స్ఫూర్తి కలిగేలా సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, వేణు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు .

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి









నవతెలంగాణ-తొగుట

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని ఎల్.బంజేరు పల్లి, లింగాపూర్, బండారు పల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్‌లు రాచకొండ మంజూల, బిక్కనూరి రజిత శ్రీశైలం, కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యం తడవకుండా ప్రభుత్వం పాలిథిన్ అందించాలని సూచించారు. తడిచిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని, మద్దతు ధర కల్పించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతు బంధు అధ్యక్షులు బోధనం కనకయ్యలు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు. అకాల వడగండ్ల వర్షంతో మండలంలోని పలు గ్రామాల రైతులకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నష్ట పోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ కృషితో సాగు నీళ్లు, కరెంటు సరఫరా అందడంతో పెద్ద ఎత్తున పంటలు సాగుచేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపిఎం ముగ్దుమ్ అలీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, డైరెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, సతీశ్, సంతో ష్ యాదవ్, ఉప సర్పంచ్‌లు రమేష్, చంద్రయ్య, కిషన్, సీసీలు దేవదాస్, రజని, సీఏలు శ్రీనివాస్ రెడ్డి, రాములు గౌడ్, శ్రీనివాస్ నాయకులు మంతూరి రమేష్, మల్లేశం, స్వామి, యాదగిరి, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పీటీసీ లక్ష్మి లింగంలు అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం జంగాపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కంచం యాదగిరి, ఎంపీటీసీ బాల మల్లేష్ గౌడ్ గ్రామస్తులు ప్రతాప్ రెడ్డి మల్లయ్య సీసీ భాస్కర్ సిబ్బంది సిద్ధిరాములు రైతులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డిలు సూచించారు. శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని రాజగోపాల్ పేట, వెంకటాపుర్, ఆంక్షాపూర్, రాంపూర్,గ్రామాల్లో ఐకేపీ,సోసైటిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2060, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2040 మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు పినకేశి శ్రీనివాస్ రెడ్డి, ఏల రాజేంద్ర ఎంపీటీసీ బెదురు తిరుపతి,నాయకులు పర్శరాములు, రంగు రాజు గౌడ్, ఏపీఎం ఆంజనేయులు, సీసీలు లింగం, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, వీఓఏ లు విజయ్, గంగారాం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి



నవతెలంగాణ-చేర్యాల

రోజుకు ఎనిమిది గంటల పని కోసం, బడా పెట్టుబడిదారుల కంపెనీ యజమానుల శ్రమ దోపిడిని అరికట్టేందుకు జరిగిన పోరాట ఫలితమే మేడే అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. 137వ మేడేను పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మేడే వారోత్సవాల సందర్భంగా గురువారం శిబిరంతోపాటు ఏర్పాటు చేసిన స్థూపానికి శుక్రవారం కళావతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్మిక, కర్షక, చిరు వ్యాపారులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ మేడే చరిత్రను కార్మికవర్గం అన్వయించుకొని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేటు ప్రైవేటీకరణ విధానాలను, కార్మిక చట్టాలను తొలగిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ మతోన్మాద విధానాలకు పాతరేసే విధంగా వివిధ రంగాల కార్మికులు చైతన్యులు కావాలని కోరారు. మేడే వారోత్సవాలు కార్మికుల విముక్తికి దోహదపడతాయన్నారు. ఈ ఉత్సవాల జయప్రదానికి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు కొంగరి వెంకట మావో, బోయిని మల్లేశం, రాళ్ల బండి నాగరాజు, బండ కింది అరుణ్ కుమార్, పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, ఎస్డి. అజ్గర్, ఆముదాల రంజిత్ రెడ్డి, స్వర్గం శ్రీకాంత్, ఎర్ర బోసు అశోక్, పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ, అత్యాచార నిందితులకు కేరాఫ్‌గా బీజేపీ



నవతెలంగాణ-సిద్దిపేట

దొంగ, అత్యాచార నిందితులకు బీజేపీ అడ్డగా మారిపోయిందని, దేశంలో మహిళలకు అన్ని వర్గాల ప్రజలు భయాందోళనలో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, నాయకులు దరిపల్లి చంద్రం, మార్కా సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం డీసీసీ కార్యాలయం ముట్టడికి బీజేపీ నాయకులు యత్నించడం పట్ల నిరసిస్తూ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో మోదీ, అమిత్ షా, బ్రిజేష్ భూషణ్‌ల ఫ్లెక్సిని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేజర్లను వేధింపులకు గురి చేస్తున్న ఎంపీ బ్రిజేష్ భూషణ్‌కు కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలుపుతుందన్నారు. బీజేపీ హిందుత్వం పేరుతో ప్రజలను రెచ్చగొడుతుందని చెప్పారు. మహిళల కోసం ఎన్నో చట్టాలను కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకొచ్చిందని, వాటిని తుంగలో తొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మైనార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మజర్ మాలిక్, ఫయాజ్ , గయాజుద్దీన్, బైరి సాయి , రాకేష్, మున్నా అనిల్, రఘుపతి, మహారాజ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితంలేక వివాహిత ఆత్మహత్య

- మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవ్ పూర్

మతిస్థిమితంలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రోషిని దేవేంద్ర (30) అనే వివాహిత యువతి గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక ప్రవర్తిస్తుంది. ఈ క్రమంలో వ్యవసాయ బావి వద్ద నాలుగు రోజుల క్రితం పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడివుంది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను వంటిమామిడిలోని ఆర్ వీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. కాగా మృతురాలు రోషిని మతిస్థిమితం సరిగా లేని కారణంగా గతంలో ఒకసారి కూడా ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని గ్రామస్థులు వివరించారు. కాగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో రోషిని దేవేంద్ర ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మృతురాలి భర్త గణేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి రజక సంఘం తరపున రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చేర్యాల మండలం నాగపురి సర్పంచ్ కరుణాకర్, రజక నాయకులు అక్కారం నర్సింలు, రాచకొండ యాదగిరి, ఎడపల్లి వెంకటయ్య, రాచమల్ల నర్సింలు, అక్కరాజు రమేశ్, వట్టిపల్లి గణేశ్, గొల్లపల్లి రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వరదరాజుల గరుడసేవ బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వరదరాజపూర్ గ్రామంలోని వరదరాజుల స్వామి దేవాలయంలోని శ్రీశ్రీశ్రీ భూనీళా సమేత వరదరాజుల స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీశ్రీశ్రీ భూనీళా సమేత వరదరాజుల స్వామి గరుడసేవ సాయంత్రం వరదరాజుల స్వామి దేవాలయం గ్రామ ఆంజనేయస్వామి దేవాలయం చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమం చేపటారు. వరదరాజపూర్ గ్రామస్తులు ఎర్రవల్లి గ్రామస్తులు అత్యంత వైభోపేతంగా కన్నుల పండుగగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. బండ్ల ఊరేగింపు మహోత్సవాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఎర్రవ ల్లి సర్పంచి భాగ్య బిక్షపతి, వరదరా జపూ ర్ మాజీ సర్పంచ్ మర్కుక్ మండల కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేరా నరేష్, ఎర్రవల్లి ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, ఆలయచైర్మన్ గోపాలకృష్ణ, జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు, ఆలయ పూజారులు వర్ధాచారి, గోపాలచారి, పురుషోత్తమచారి, వరదరాజ పూర్ గ్రామస్తులు ఎర్రవల్లి గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులున్నారు.

ప్రజలందరు కంటి పరీక్షలు చేసుకోవాలి

- ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మి లింగం



నవతెలంగాణ-మిరుదొడ్డి

కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మి లింగంలు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఫైలేరియా కిట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత మధు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి చిరంజీవి, డాక్టర్‌తో పాటు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట



ప్రజలందరు కంటి పరీక్షలు చేసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి సూచించారు. శుక్రవా రం ఎల్.బంజేరు పల్లి గ్రామంలో సర్పంచ్ రాచకొండ మంజూల సత్యనారాయణ, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్యతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామాలలో చాలా మంది ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతు న్నారని కంటి వెలుగు శిబిరం ద్వారా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కొమురయ్యలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్, కిరణ్ కుమారి, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, ఏఎస్ఎం లక్ష్మీ, అప్తో మెట్రిస్టు సాయిలు, డాటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ శోభ, ఆశా కార్యకర్తలు సునందా, శారదా, భాగ్యలక్ష్మి, వినోద, పాలక వర్గం, గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు. మొదటి రోజు 152 మంది కంటి పరీక్షలు చేసుకున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

8న అప్రెంటిస్ జాబ్ మేళా



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 8న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు "ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ జాబ్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ డి.వెంకటరమణ తెలిపారు. ఈ మేళాలో సుమారు 15 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సిహెచ్.అనిల్ కుమార్ (9542258788)ను సంప్రదించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెక్కపల్లి రాజమల్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు గుండెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమైనారు. సీనియర్ జర్నలిస్టులు అంబటి వెంకట్ గౌడ్, గన్నె తిరుపతిరెడ్డి, అవధూత బాలరాజు, చిందం కరుణాకర్, మెట్ల రాజ్ కుమార్, ఎల్.పరుశరాములు గౌడ్‌లతో కూడిన "ఆరుగురు సభ్యుల సమన్వయ కమిటీ"ని నూతనంగా నియమించారు. సీనియర్ జర్నలిస్ట్ ఇంగు శివకుమార్ సమన్వయ కర్తగా ఉండి ఈ సమావేశంలో కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పలువురు పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

- ప్రభుత్వానికి పంచాయతీ కార్మికుల డిమాండ్
- సమ్మె బాట పట్టిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామాల పరిశుభ్రతతో పాటు గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారంలో పంచాయతీ సిబ్బంది, కార్మికులది ప్రధాన భూమిక పోషిస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణ వద్ద మండలంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ. 21,100 వేతనంతో పాటు ఆరోగ్య, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు బోనగిరి లక్ష్మణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని అయా గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు హాజరయ్యారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విభాగంలో ఖాళీగా ఉన్న ఒక్క పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.హేమలత శుక్రవారం తెలిపారు. సంబంధిత విభాగంలో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. అనుభవం, పీహెచ్‌డీ, ఎన్ఈటీ, ఎస్ ఈటీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ సెల్ నెంబర్ 9533818889కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతల మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మీస పార్వతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధి లింగం, ముదిరాజ్ కుల పెద్దలు పొన్నం మైసయ్య, కోడూరు సాంబయ్య, పిట్టల అంజయ్య, జంగా నరసింహులు, సుధాకర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా గణేష్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో ప్రస్తుతం కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. రాజేంద్ర కుమార్ రెండు నెలలపాటు సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న గణేష్ రెడ్డికి దుబ్బాకతోపాటు అదనంగా చేర్యాల కమిషనర్‌గా శుక్రవారం పూర్తి బాధ్యతలు అప్పగించారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఉపయోగపడతాయి

- మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

యువతకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. మండలంలోని చేబర్తి గ్రామంలో గత వారం రోజులుగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఫైనల్‌కు చేబర్తి సీనియర్ జూనియర్ టీములు చేరుకున్నాయి. శుక్రవారం ఆ రెండు టీములు ఫైనల్లో తలపడగా చేబర్తి సర్పంచ్ అశోక్ కెప్టెన్సీలోని సీనియర్ టీం విజయం సాధించగా రన్నర్స్‌గా జూనియర్ టీం నిలిచింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ అశోక్ ఉపసర్పంచ్ స్వామిలతో కలిసి క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత విద్యుత్తు పాటు క్రీడల్లో రాణించాలని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలను ఉపయోగించుకుని జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలలో ఆడటానికి ఈ పోటీలను ఉపయోగించుకోవాలని సూచించారు

నేడు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా సమీక్ష సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం, భవిష్యత్ కార్యాచరణపై శనివారం సమీక్ష ఉంటుందని జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు కాసేపాక రాజేందర్, కనకయ్య, జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రతి మండల అధ్యక్షులు బాధ్యత తీసుకొని ప్రతి గ్రామం నుంచి హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు, దేవులపల్లి నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ స్వాములు



నవ తెలంగాణ - సిద్ధిపేట

సిద్ధిపేట జిల్లా కేంద్రం కోటిలింగాల దేవస్థానం నుంచి హనుమాన్ మాల ధారణ స్వాములు శుక్రవారం కాలినడకతో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి బయలుదేరారు. కోటిలింగాల సన్నిధానం నుండి సంగెం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది హనుమాన్ స్వాములు కొండగట్టుకు బయలుదేరారు. మూడు రోజులపాటు సుమారు 80 కిలోమీటర్లు పాదయాత్రగా నడిచి ఆంజనేయ స్వామిని దర్శించుకోనున్నారు. కార్యక్రమంలో నరేష్ చారి, భూపాల్ గౌడ్, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఆవాలతో బుద్ధుడి చిత్రం



నవ తెలంగాణ -గజ్వేల్

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని బుద్ధుని చిత్రాన్ని వినూతనగా ఆవాలతో అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యక్రమంలో ఆవిష్కరించారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన కళారత్న రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీత, రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా వేశానన్నారు. వెయ్యి యుద్ధాలు గెలవడం కంటే నిన్ను నువ్వు గెలవడం నీ గురించి నువ్వు తెలుసుకోవడం ఎంతో అవసరం. నిన్ను నువ్వు గెలిస్తే నీ నుంచి నీ గెలుపు ఎవరు దూరం చేయలేరు అని బోధించిన బుద్ధుని బోధనలు మనమందరం తప్పక తెలుసుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.

సూరంపల్లి సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ -దౌల్తాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబెద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు ఉప సర్పంచ్, దళితులను అవమానపర్చిన సూరంపల్లి సర్పంచ్ అయ్యగారి నర్సింలును పదవి నుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజం డిమాండ్ చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ ప్రెస్క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సర్పంచ్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనకపోవడంపై సూరంపల్లి గ్రామ వాట్సప్ గ్రూప్ లో ప్రశ్నించిన పాపానికి సర్పంచ్ కేసులు పెడతానని బెదిరించాడని తెలిపారు. సర్పంచ్‌ను సస్పెండ్ చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు దుర్గని నర్సింలు, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా కార్యదర్శి బాలిగారి కృష్ణ, ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు జంగాపల్లి గువ్వలేగి సాయిలు పాల్గొన్నారు.

ఇది రైతు ప్రభుత్వం



నవ తెలంగాణ కొండపాక

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి ఇది రైతు ప్రభుత్వం అని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కొండపాక సరసనగండ్ల మర్పడగా బంగారం గ్రామాలలో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని తెలిపారు. పండిన ప్రతి గింజ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనే విధంగా నిధులను కేటాయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ భాస్కర్ ఆరుట్ల కనకయ్య రామకృష్ణారెడ్డి సింగాటం రాములు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నియంత్రణకు కంటి వెలుగు



నవతెలంగాణ-కోహెడ

అంధత్వ నియంత్రణకు కంటి వెలుగు ఎంతగానో దోహదపడుతుందని తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ల సహాకారంతో కంటి వెలుగు పేద ప్రజల కుటుంబాలలో వెలుగులు నింపుతుందన్నారు. అనంతరం గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దలు ఇవ్వడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొనే శేఖర్, వార్డు సభ్యులు ముప్పిడి గోపాల్‌రెడ్డి, జాలిగం దుర్గయ్య, ఎర్రవెల్లి స్వరూప దాసు, ద్యాగల అనురాధ శేఖర్, చామంతుల తిరుపతి, బోయిని యాదయ్య కోఆప్షన్ సభ్యులు సంపత్, నారాయణరెడ్డి, కార్యదర్శి రమేష్, ఐకేపీ తిరుపతి, రాజమౌళి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బండమీది రాజమౌళి, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ కుమార్, గ్రామస్థులు పిల్లి సత్యానారాయణ, తడిసిన శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల కిషన్, చుంచు శ్రీనివాస్, కొత్తూరి రాజేందర్, యాదయ్య, ఏఎన్ఎం ఇంద్రారాణి, అంగన్వాడీ టీచర్‌లు ముప్పిడి దమయంతి, చెప్యాల స్వరూప, యాటెల్లి యాదమ్మ, కొత్తూరి రాణి, ఆశాలు ఎర్రవెల్లి లక్ష్మి, మీర్జాపురం మమత, యాటెల్లి సప్న, రేఖ, మమత, యాటెల్లి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవ తెలంగాణ కొండపాక

ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొండపాక మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు వీవోఏల సమ్మెను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రారంభించి మాట్లాడుతూ ఐకెపిలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వమే గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులకు నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మండల





వివోఏల సంఘం నాయకులు తలపాక కిష్టయ్య మండల నాయకులు శంకర్, మహాలక్ష్మి, నాగలక్ష్మి,కే.పద్మ,సి హెచ్. లక్ష్మి,వి. రాములు, సందీప్, కిష్టయ్య, భాగ్యరాణి,రేణుక, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్: డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మెదక్ కలెక్టరేట్ ముందు వీవోఏలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. మెదక్ బస్ డిపో నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. 19 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ఏమాత్రం ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు సాయిలు కార్యదర్శి స్వరూపరాణి కోశాధికారి కవిత వెంకటి వెంకటేష్ వి ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కరువు

నవతెలంగాణ-నంగునూరు

వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కరువయ్యాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు.శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన మాటలకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్పిన మాటలు పొంతన లేకుండా ఉండడంతో రైతులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చెప్పే విధంగా రైతుల వడ్లను కొనుగోలు చేయడం లేదని తెలిపారు. తేమ శాతం 20 ఉన్న తూకం వేస్తామని, తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకుంటామనే మాటలు ఎక్కడ కనబడటం లేదన్నారు. కేంద్రాల నిర్వహకులు 13-15 శాతం ఉన్న తూకం వేయకుండా ఇంకా ఆరబెట్టాలని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. రైతుల వద్ద నుండి తాలు,మట్టి,తేమ పేరిటా అడ్డగోలుగా క్వింటాలుకు మూడు, నాలుగు కిలోల చొప్పున దోసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి లోడుకు రెండు, మూడు క్వింటాళ్ల వడ్లను కోత పెడుతూ రైతుల ఆరుగాళ్ళ కష్టాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తూకంలో అడ్డగోలు ఆంక్షలు లేకుండా



వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అదే రైతులతో కలిసి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు చింతల రాజు, కోల వీరయ్య గౌడ్, సొప్పరి బాలయ్య, కొండిల్ల రాములు,గౌరబోయిన కనకయ్య, లక్ష్మి, సత్తవ్వ, మల్లయ్య,గౌస్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పనులు ఫుల్..బిల్లులు నిల్

9 తొమ్మిది మాసాలైనా చిల్లిగవ్వ ఇవ్వని ప్రభుత్వం

నవతెలంగాణ - దౌల్తాబాద్

గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు కృషి చేయాలని ప్రభుత్వం హామీ ఇస్తున్నప్పటికీ తమకు రావలసిన బిల్లులు రావడంలేదని, తాము అప్పులపాలు అయ్యామని సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల సర్పంచులు నిరసన వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధి అధికారి రాజేష్ కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచుల సమక్షంలో తీర్మానించుకొని వారి బాధలను స్థానిక విలేకరులకు విన్నవించారు. పల్లె ప్రగతిలో శ్రమ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని. ఇప్పటివరకు బిల్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని. తెచ్చిన రూపాయలకు వడ్డీ చెల్లించుకోలేని పరిస్థితి నెలకొందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించుకోవాలని మండల సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం గౌరవ అధ్యక్షులు దార సత్యానారాయణ. సర్పంచులు ఉప్పర్ పల్లి సర్పంచ్ చిత్తారి గౌడ్. గువ్వవేగి



సర్పంచ్ లతా మధుసూదన్ రెడ్డి. గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస. సూరంపల్లి సర్పంచ్ అయ్యగారి నర్సింలు. లింగాయపల్లి తండా సర్పంచ్. దౌల్తాబాద్ సర్పంచ్ యాదగిరి. గుడుగుపల్లి సర్పంచ్ శివకుమార్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీడీవో రాజేష్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.

అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వరా?

నవ తెలంగాణ మిరుదొడ్డి

గ్రామ పంచాయతీల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాలరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎంపీడీవో రాజిరెడ్డికి పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వినతిపత్రం అందించారు. పది నెలలుగా సర్పంచులకు బిల్లులు, వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఉమ్మడి మండల సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో గత పది నెలల క్రితం చేసిన పనులకు కూడా బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం బకాయిలు ఉన్న బిల్లులను వెంటనే చెల్లించడంతోపాటు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా గ్రామ



పంచాయతీలకు రావలసిన బిల్లులను చెల్లించకపోతే మూకుమ్మడిగా సర్పంచులు ఆందోళనలకు దిగడంతో పాటు రాజీనామాలకు సైతం సిద్ధపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభ్యున్నతి కోసం సర్పంచ్ల ద్వారా పనులు చేయించి, ప్రజా ప్రతినిధులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. సర్పంచ్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిష్టయ్య, సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

మంత్రికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినతి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు హాజరైన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ లకు అక్కన్నపేట మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులరైజేషన్ చేయాలని వినతి పత్రం అందజేశారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జేపీఎస్ లు సమ్మె చేయటం ఏంటని సమ్మె విరమించాలని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, 100% రెగ్యులరైజ్ చేయాలని ఉద్దేశంతో ఉందన్నారు .నోటిఫికేషన్ లో ఇచ్చిన జీవో ప్రకారం గా జేపీఎస్ లను పంచాయతీ కార్యదర్శి గా రెగ్యులర్ చేస్తామని అన్నారు. అనవసరంగా సమ్మె చేస్తూ ప్రభుత్వాన్ని దూరం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపేట మండలం నుండి ప్రతి పత్రం అందించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సన్నిల తిరుమల, దివ్య, శారద, జ్యోతి, శ్వేత పాల్గొన్నారు.



ఘనంగా జెడ్పీటీసీ పెళ్లి రోజు వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ 22వ పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం జెడ్పిటిసి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ అండగా నిలుస్తున్న జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యువసేన సభ్యులు జాల పోచయ్య, జిపి స్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, బొమ్మెన శ్రీనివాస్, కనకరాజు, తాడెం శ్రీకాంత్, ఇంతియాజ్, షాదుల్, బూరుపల్లి లక్ష్మణ్, మ్యాదరిమధు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వెల్దుర్తి

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలో మంగళపర్తి శివారులో స్టార్ రెస్టారెంట్ భవనంలో శుక్రవారం జరిగాయి. ఈ జన్మదిన వేడుకల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. భారీ పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదిన వేడుకలను నిర్వహించుకోవాలన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన మండల బీసీ అధ్యక్షుడు ఎర్ర గౌడ్ కుమార్తె భవ్య వివాహం శుక్రవారం బీబీపేట ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సొసైటీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, రెడ్డి శెట్టి రవీందర్, రంజిత్ గౌడ్, దుర్గయ్య,, నాయిని వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

అన్ని కాలనీల్లో సీసీరోడ్డు వేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లోని అన్ని కాలనీలలో సీసీరోడ్డు వేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. జనావాసాలలో సీసీరోడ్లు వేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అయ్యప్ప నగర్ కాలనీలోని రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పూర్తిగా పాడై వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

స్వేచ్ఛ సమానత్వమే బుద్ధుని మార్గదర్శకాలు



నవతెలంగాణ-రాయపోల్

సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం హేతుబద్ధమైన సత్యాన్ని ప్రబోధించే విలువలు గల సమసమాజం ఏర్పడాలంటే గౌతమ బుద్ధుడు సూచించిన బౌద్ధం ద్వారానే సాధ్యమవుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ అన్నారు. శుక్రవారం వైశాఖ పూర్ణిమ 2567వ బుద్ధ జయంతి సందర్భంగా గౌతమ బుద్ధుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం అనేది శాస్త్రానికి మార్పునకు అనుగుణంగా ఉండాలన్నారు. నీతిని ప్రభోదించేదిగా ఉండాలన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మానవీయ విలువలు కలిగినదిగా ఉండాలన్నారు. హేతువుకు బద్ధమై ఉండాలన్నారు. సమత,కరుణ, ప్రజ్ఞను ప్రబోధించిన మార్గదర్శకుడు బుద్ధుడు అన్నారు. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని మార్గంలో నడిచారన్నారు. ప్రపంచాన్ని ప్రభావితం చేసే మతాలు క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం. మిగత మతాలు మోక్షదాతలు ఉన్నారని ప్రబోధించాయన్నారు. బుద్ధుడు మార్గదర్శకాలు మాత్రం మార్గదాతనే కానీ మోక్షదాతను కాదని ప్రబోధించిందన్నారు. తాను ప్రబోధించింది గుడ్డిగా నమ్మకుండా పరీక్షించుకొని ఆచరించాలని ప్రబోధించాలన్నారు. సత్యాన్ని సత్యంగాను, అసత్యాన్ని అసత్యంగా తెలుసుకోమన్నారు. సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒక నైతిక భావనగా బుద్ధుని బోధనలు సూచించాయి. గౌతమ బుద్ధుని మార్గంలో నేటి సమాజం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, అయేషా పర్వీన్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్ళికి పుస్తె మట్టెలు అందజేత





నవతెలంగాణ-కౌడిపల్లి : దివంగత చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మండల పరిధిలోని రాజిపేట గ్రామానికి చెందిన కూచట్ల శేఖర్ యాదవ్ నిరుపేద వధువుకు పుస్తెమట్టెలను, రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రత్నమ్మకు ముగ్గురు ఆడపిల్లలే ఉండగా వారి కుమార్తె అయిన ద్వితీయ పుత్రిక మాధవి వివాహానికి పుస్తె మట్టెలు, రూ.10 వేల నగదును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజిపేట సర్పంచ్ లింగం గౌడ్ ఉప సర్పంచ్ శివయ్య, మాజీ సర్పంచ్ పాష, దుర్గయ్య మహమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ మల్లేష్ యాదవ్ వార్డ్ మెంబర్ తిరుమలేష్, గ్రామస్తులు బిక్షపతి గౌడ్, వెంకటేశం గౌడ్, రమేష్ గౌడ్, గణేష్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ జగన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రానికి చెందిన గెరిగంటి ఎల్లయ్య కళావతిల కూతురు పెళ్లికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి పుస్తె మట్టెలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కన్నగారి లింగం గౌడ్ చేతుల మీదుగా పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమావత్ వినోద్ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సీఐటీయూ సేవా కార్యక్రమాలు అభినందనీయం



నవ తెలంగాణ-దుబ్బాక

సీఐటీయూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తూనే... మరోపక్క సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. ప్రజలకు అంబలి పంపిణీ చేయడం, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం పట్ల సీఐటీయూ సేవలను కొనియాడారు. మేడే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు చైర్ పర్సన్ వనిత,సిడిపిఓ చంద్రకళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన దివ్య, జయ, బాలలక్ష్మి, వాణి, మానసలకు చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, సీఐటీయూ జిల్లా కోశాధికారి జి భాస్కర్, దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. టీఎస్ సీపీఎస్ఈయు మెదక్ జిల్లా అధ్యక్షుడు భిక్కనూరు ఎల్లయ్య, నాయకులు శ్రావణ్, మల్లేశం పలువురున్నారు.

కోర్టు ఆవరణలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

నవ తెలంగాణ - సిద్దిపేట



లయన్స్ క్లబ్ సిద్దిపేట్ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సహకారంతో సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంప్‌ను సీనియర్ సివిల్ జడ్జి మిలింది కామ్లే, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యం బాగుంటేనే అందరం బాగుంటాయని అన్నారు. ఇలాంటి క్యాంపులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. లైన్స్ క్లబ్, హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. హెల్త్ క్యాంపులో షుగర్ టెస్ట్ బిపి చెకప్ హార్ట్ కు సంబంధించిన 300 మంది పేషెంట్లకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, న్యాయవాదులు రాజేష్, లక్ష్మీనారాయణ, బాబురావు ,తిరుపతి రెడ్డి,శ్రీశైలం,జనారెడ్డి,ప్రసాద్, రాములు,వైద్యులు ఆనంద్ రాజ్, ,త్రివిక్రమ్ ,కిషోర్ ,రాజేశం,పరశురాం లైన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చింత భాస్కర్, కోఆర్డినేటర్ లగిశెట్టి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఏడు మేకల మృతి

నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో ఎర్రోళ్ల బింగి బాలయ్యకు చెందిన పాకలో ఉన్న మేకలపై శుక్రవారం కుక్కలు దాడి చేయడంతో ఏడు మేకలు మృతి చెందాయ ని, సుమారు రూ.80 వేలు నష్టపోయానని తెలిపారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



భజరంగ్‌దళ్‌ను నిషేదిస్తామని కాంగ్రెస్ ప్రకటించడం సిగ్గుచేటు



నవ తెలంగాణ - సిద్దిపేట

భజరంగ్ దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కర్ణాటక ఎన్నికల మానిఫెస్టోలో భజరంగ్ దళ్ ను నిషేదిస్తామని కాంగ్రెస్ ప్రకటించడాన్ని నిరసిస్తూ పార్టీ పిలుపుమేరకు శుక్రవారం సిద్దిపేటలో కాంగ్రెస్ కార్యాలయం ముందు నిరసన తెలుపడానికి ఆయన బిజెపి శ్రేణులతో కలిసి వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో శ్రీకాంత్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రతి శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్,మహిళా మోర్చా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణ రెడ్డి,కొత్తపల్లి వేణుగోపాల్, గోనె మార్కండేయులు, సత్యనారాయణ, అంబటిపల్లి శ్రీనివాస్, యాదన్ రావు, కనకరాజు, ఉమాపతి, మెతుకు శ్రీనివాస్, వెంకట్, శ్రీనివాస్, పద్మ, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అక్కన్నపేట మండల కాంగ్రెస్ నాయకులను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలను అరెస్టు అయితే తప్ప హుస్నాబాద్ గడ్డమీద అడుగుపెట్టే దమ్ము లేని దద్దమ్మ నాయకుడు కేటీఆర్ అని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఉంటే అరెస్టులు చేయాల్సిన అవసరం ఏముందని, ప్రతిపక్షాల గొంతులను నొక్కుకుంటూ పర్యటనలు చేస్తున్న మంత్రి 60 ఏళ్ల కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో హుస్నాబాద్ టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్ హుస్నాబాద్ మాజీ ఎంపిటిసి ఎండి హసన్, వెన్నరాజు, ఎస్టి సెల్ అధ్యక్షులు బిక్యా నాయక్ అక్కన్నపేట బీసీ సెల్ అధ్యక్షుడు చింతల బాలరాజు, యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ నకీర్తి మునిరాజు, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్, నగేష్, మార్పాక గణేష్, బూరుగు సతీష్, మూడిక ప్రశాంత్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, ఉన్నారు.



నవతెలంగాణ

ఆటో కార్మికుడి కూతురి వివాహానికి ఆటో



సొసైటీ పెళ్లి కానుక

నవతెలంగాణ-సిద్దపేట రూరల్

నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లి గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు పంగ శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహానానికి మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా ఆటో క్రెడిట్- కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు పాల సాయిరాం ఆధ్వర్యంలో రూ. 5016 చెక్కు పెళ్లి కూతురు తండ్రి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

కారల్ మార్క్స్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి



నవతెలంగాణ-చేర్యాల

సమానత్వ సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన ప్రపంచ మేధావి మార్క్స్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. కారల్ మార్క్స్ 205వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోస్3 సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల నాయకులు బండారి కనకయ్య, పొన్నబోయిన కనకయ్య, ఎండి. షాదుల్లా, బాల్ రాజు, సురేందర్ పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ మౌలిక వసతులు కల్పన చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు అజయ్ రెడ్డి, మోర్స్ శ్రీనివాస్ రెడ్డి, పాములపర్తి యూత్ అధ్యక్షులు బోయిని మురళి కృష్ణ, శ్రీనివాస్ ,మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఉత్సవంలో పాల్గొన్న మ్యాకల కనకయ్య

నవతెలంగాణ-మర్కుక్

జగదేవపూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామదేవతల ఉత్సవాల్లో భాగంగా గురువారం పెద్దమ్మ తల్లి గంగ తెప్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్‌తో కలిసి పెద్దమ్మను దర్శించుకున్నారు. అనంతరం మేకల కనకయ్యను జగదేవపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కొంపెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామ పెద్దలు పెద్దమల రాజయ్య, రావుల నర్సింలు, కొంపల్లి కృష్ణ, రాయడం చంద్రయ్య, నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు ఘనమైన బాలయ్య, యూత్ అధ్యక్షుడు రాగుల శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు ఇప్ప సుధాకర్, ఆరే కనకయ్య, గ్రామ క్యాషియర్ రాగుల బాల నర్సయ్య, సడాల కర్ణాకర్, మండల యువజన ప్రధాన కార్యదర్శి ఇగుళ్ల బాలకిషన్



ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులున్నారు.

దేవాలయ విస్తరణకు భూమి పూజ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు నల్ల పోచమ్మ దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యం కోసం నల్ల పోచమ్మ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండప విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్,మాజి ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాగుల సారయ్య, ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, సోసైటి ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, సిద్దన్న పేట ఎంపీటీసీ బెదురు తిరుపతి, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు పందిళ్ళ మోహన్ రెడ్డి, గుంటిపల్లి శ్రీనివాస్, పప్పు రాజి రెడ్డి, సనాధుల బాల పోచయ్య, బీనబోయిన మల్లేశం, గ్రామ పెద్దలు మంగు పణి రాజు, పురో హితులు సాయి నాథ శర్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఎమ్మార్ పీఎస్ టీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం కేంద్రంలో ఎమ్మార్ పీఎస్-టీఎస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జరుబోయే జిల్లా సమావేశానికి నియోజకవర్గం ఎమ్మార్ పీఎస్ టీఎస్ కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయటం, దళితులకు దళితబంధు రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకోవడం, కొత్తగా కట్టిన సచివాలయంకు డాక్టర్ బీర్ అంబేద్కర్ పేరుపెట్టడం దళితుల ఆత్మ గౌరవానికి నిదర్శనమన్నారుమీ మేరకు సీఎం కేసిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో జరగబోయే సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్, గుర్రాల శ్రీను, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గం నాయకులు



అందరు హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణుల నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

కర్ణాటక ఎన్నికల్లో భాగంగా బజరంగ్‌ధళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడాన్ని నిరసిస్తూ బీజెపి ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట శాంతి యుతంగా హనుమాన్ చాలీసా పఠనం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికల్లో అధికార వ్యామోహంతో.. ముస్లిం ఓటు బ్యాంకు కోసం హిందూ వ్యతిరేక విధానాలను, దేశ రక్షణకు భంగం కలిగించే దేశ విచ్చిన్నకర నిర్ణయాలను పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం సరైంది కాదన్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత్‌రెడ్డి, కొండపురం జగన్, సురేందర్, నాయ కులు పోచారం రాములు, రవి శంకర్, ఆకుల సాయికుమార్, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప గుడికి వైస్ ఎంపీపీ రమేష్ విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ క్రతువులో భాగంగా తనవంతు సహాయంగా జిన్నారం వైస్ ఎంపీపీ రమేష్ రూ.50వేల ఒక వందను విరాళంగా పంచాయతీ పాల కవర్గం బందానికి నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో కూడిన కార్యక్రమాలు సమాజానికి గొప్ప మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరివి ఆంజనేయులు, పట్లోళ్ల జాంగిరీ రెడ్డి, జింకల శ్రీనివాస్, ఊట్ల ఉపసర్పంచ్ జింకల రవీందర్, పట్లోళ్ల మహేందర్ రెడ్డి, నందుగౌడ్, పూజరీ రాజు, బుషిగారి కష్ణ, అన్నారం సాయిలు, గంగురాజు, కష్ణ, పలువు నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

